# ఇదో 'ప్చ్' కథ ★

రచన:
శ్రీ బి. వి. డి. ప్రసాదరావు

"ఇది నీ కుల వృత్తి కదూ?"

"ఊఁ"

"ఏమని పిలవమంటావ్?"

"మీ ఇష్టం..."

"మీ ఇష్టమ్..."

"ఊఁ"

"ఏమిటి?—అలా పిలిస్తే పలికేలావ్!"

"ముందే చెప్పాగా...మీ ఇష్టమని"

"చంపావ్, పో...సరే, 'రమణీ' అననా?"

"రమణీ!"

"ఊఁ."

"ఏం చదువుకున్నావ్?"

"రాత తెలీని మాట లెన్నింటినో నేర్చుకున్నాను... కుంటున్నాను."

"అంటే?!"

"మీ లాంటి వారు, ఇక్కడ, అనే మాటలను నేర్చుకుంటున్నాను..."

"తెలివిగా మాట్లాడతావ్ స్మీ!'.

"భుక్తి కోసం..."

"ఎంత వస్తోందేమిటి, రోజుకు?"

"ఏమిటి అలా చూస్తున్నావ్?... తెలుసుకుందా మన్న కుతూహలం - ప్లీజ్ - చెప్పవూ?"

"15 - 20 మధ్య వుంటుంది."

"అంటే, సుమారు నెలకు 450 - 600 మధ్య వుంటుంది కదూ?"

"ఊఁ. వుండొచ్చు..."

"మంచి 'డిమాండే' అన్నమాట..."

"చూడు..."

"నిన్ను పెళ్ళిచేసుకుంటాను - ఇష్టమేనా?"

"...పెళ్ళా!...నాకా? నన్ను చేసుకుంటారా?"

"ఊఁ...నిన్నే...ఏం?"

"నువ్వు వొప్పుకుంటే రేపే మన పెళ్ళి..."

"పెద్ద హడావిడి లేకుండా, గుడిలో, దేవుడి ముందు, నీ మెడలో పసుపుత్రాడు కట్టేస్తాను..."

"మీ వాళ్ళను అడగమంటావా?"

"ఊహుఁ."

"ఏం?!"

"నా వాళ్ళు ఎవరూ లేరు..."

"మా వీధి గుమ్మంలో కూచున్న ముసలమ్మ..."

"మా యజమాని."

"ఆమె నడుగుతాను..."

"మరి, మీ వాళ్ళు?!"

"ఫర్వాలేదు... నా కెదురు చెప్పరు - ఏమంటావ్?"

"సంతోషం..."

"నాకు భయం లేదు..."

"ఏమిటలా చూస్తున్నావ్?"

"మీరు...మీరు దేవుడు లాంటి - ఊహుఁ - మీరూ ఒక దేవుడేనండీ..."

"కాదు... నేనొక అన్-ఎంప్లాయ్‌మెంటుని..."

"అంటే?!"

"ఉద్యోగాల ముష్టివాడ్ని..."

"అయితే, మీరేపని చెయ్యడం లేదా?"

"ఇప్పటి వరకు ఏదీ లేదు...నిన్ను పెళ్ళి చేసుకుంటే, ఇక నా చేతినిండా పనే..."

"ఎలా?!"

"అప్పుడు, నీ యజమానిని నేనేగా..."

"అరె! ఏమిటా చప్పుడు?!...తలుపులను ఎవరలా బాదుతున్నారు?!..."



"ఏమో... చూస్తానుండండీ..."

"అరె!...పోలీసులు!"

"...ఏమిటి, నా 'రమణి' చెయ్యిని పట్టుకున్నారు వాళ్ళు...అరె! లోనికి వచ్చేస్తున్నారేమిటి?!"

"మిమ్మల్ని లాకప్‌లో పడేయడానికి... వెధవా! అరె! అప్పలస్వామీ! చూడు — వీడు... వాడులా వున్నాడు!"

...అవునోయ్ — అలాగే వున్నాడు — బయట ఎస్.ఐ. గారు వున్నారు — అక్కడకు లాక్కుపదా...

సార్! వీడ్ని చూడండీ... మనకు, సాయంకాలం రిపోర్టులో ఇచ్చిన ఫోటోలో మనిషిలా వున్నాడు...

...యస్ వీడేవాడు వెధవా! నీకూ సుఖం కావాలా? అందుకు తప్పించుకుంటావా?... ఆఁ...

ఎవరండీ ఈయన?

ముందు నువ్వు నడు, ముసలిదానా...

చిత్రం... ఈయన ఎవరో...

ఈయన... వీడు, మెంటల్ హాస్పిటల్ నుంచి తప్పించుకున్న ఓ పిచ్చివాడు...

పిచ్చోడా?!

అవును... ఉద్యోగం దొరక్క, మగ దిక్కులేని తన కుటుంబాన్ని పోషించలేక — పిచ్చివాడై, హాస్పిటల్‌లో ఉంటున్నాడట, నెల నుంచి...

పిచ్చోడు అరుస్తూనే ఉన్నాడు పోలీసులు లాక్కుపోతూనే ఉన్నారు.

---


# కావలెను

మా ఫాక్టరీలో తయారైన జంకాళాచే, మరియు బెడ్ షీట్లు ప్రసిద్ధి చెందినది. వాడిన ప్రతివారూ మెచ్చుకుంటున్నారు. వీటికి ప్రతినిధిగానున్నవారు మంచి లాభము పొందుతున్నారు.

ఎల్. ఐ. సి. ఏజెంట్లు, రిటైరయిన గవర్నమెంటు పనివారినుంచి, తమ విరామకాలమును వృధా చేయక మా బెడ్ షీట్లు, జంకాళాలకు ప్రతినిధిగా వుండి మంచి లాభము పొందుటకు దరఖాస్తులు కోరబడుచున్నాము.

—: వివరములకు :—

SRI PASUPATHI INDUSTRIALS

P. B. No. 48 BHAVANI - 638 301


# శరత్ సాహితీ భావాలు

★★★

మానవుడు దుఃఖానుభవాల్ని సుస్పష్టంగా ప్రకటించుకోగల భాష ఏదీ ఇంతవరకూ కని పెట్ట బడలేదు.

ఎంత గొప్పకారణమున్నా మానవులు బంధొరులు ద్వేషించుకోవడం మహాపాపం. నేను పాపుల యెడ పక్షపాతి నన్న మాట సత్యం!

హత్య నేరానికి ఏ అభాగ్యునికైనా ఉరిశిక్ష విధించిన జడ్జి, విమర్శకుడు కానీ నేరస్థుని హృదయ దౌర్బల్యమును గ్రహించి తేలిక శిక్ష విధించితే అప్పుడు తను కలికి దగ్గరవుతాడు.

తన అజాగ్రత్త వలన చెట్టు మీది నుండి క్రిందపడి కాళ్ళు చేతులు విరగ్గొట్టుకొని భూమ్యాకర్షణవల్లనే తను పడ్డానని, దాని మీద నేరం మోపితే ఎంత మూర్ఖంగా వుంటుందో ప్రేమ కఠినమన్నా, ఘృణీభూతమన్నా అంతమూర్ఖంగా వుంటుంది.

దేహం కంటే ప్రేమా, సంఘుంకంటే వ్యక్తి కళ్యాణం అధికం.

అంధుడు గోతిలో పడి తేలోకులు వాణ్ణి లేవదీయడానికి పరుగెత్తుతారు. కానీ కామాంధుడు గోతిలో పడితే వాణ్ణి అందులోనే పూడ్చిపెడతారు

లోభత్వము కూడా ఒక అంటురోగమే!

చేతిలో డబ్బున్నవాడిని, శరీరంలో బలమున్నవాడిని సంఘం ఏమీ చెయ్యలేదు.

స్త్రీలను స్త్రీలు చాలా తొందరగా గుర్తిస్తారు.

—సేకరణ: "రాధేయ"